AUM SRI SAI RAM

SRI SATHYA SAI SEVA ORGANISATIONS
TELANGANA

P Venkat Rao
State President

: 9000 511 567
: saipvrao246@gmail.com

**Cir.No.21/2021/SP/TS** **Date: 17-03-2021**

జిల్లా అధ్యక్షులకు మరియు కార్యనిర్వాహక అధ్యక్షులకు,

ఆత్మీయ సాయిరాం!

శ్రీ సత్యసాయి సేవా సంస్థల డివైన్ చార్టర్ మీ అందరికీ అందించబడినది. దీనికి తోడు శ్రీ సత్యసాయి సేవా సంస్థల అఖిల భారత అధ్యక్షులు కూడా తమ వెబినార్ లో రాష్ట్రంలో/ జిల్లాలో / సమితిలో సంస్థాగత కార్యవర్గం పరిధిని ఖచ్చితంగా తెలియ చేసినారు. తదనుగుణంగా, ఈ క్రింది సమన్వయ కర్తలను మీ జిల్లా / సమితి స్థాయిలో ఎవరిని సూచిస్తున్నారో రాష్ట్ర అధ్యక్షుల అనుమతికై ఆయా పేర్లను జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు వెంటనే తెలియపరచవలెను.

| జిల్లా సమన్వయ కర్తలు | సమితి సమన్వయ కర్తలు |
|---|---|
| ఆధ్యాత్మిక విభాగం:<br>• జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త (పురుషుడు)<br>• జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త (మహిళ) | ఆధ్యాత్మిక విభాగం:<br>• సమితి ఆధ్యాత్మిక సమన్వయకర్త (పురుషుడు)<br>• సమితి ఆధ్యాత్మిక సమన్వయకర్త (మహిళ) |
| విద్యా విభాగం:<br>• జిల్లా బాలవికాస్ సమన్వయకర్త (పురుషుడు)<br>• జిల్లా బాలవికాస్ సమన్వయకర్త (మహిళ) | విద్యా విభాగం:<br>• సమితి బాలవికాస్ సమన్వయకర్త (పురుషుడు)<br>• సమితి బాలవికాస్ సమన్వయకర్త (మహిళ) |
| సేవా విభాగం:<br>• జిల్లా సేవా సమన్వయకర్త (పురుషుడు)<br>• జిల్లా సేవా సమన్వయకర్త (మహిళ) | సేవా విభాగం:<br>• సమితి సేవా సమన్వయకర్త (పురుషుడు)<br>• సమితి సేవా సమన్వయకర్త (మహిళ) |
| యువత:<br>• జిల్లా యువ సమన్వయకర్త (పురుషుడు)<br>• జిల్లా యువ సమన్వయకర్త (మహిళ) | యువత:<br>• సమితి యువ సమన్వయకర్త (పురుషుడు)<br>• సమితి యువ సమన్వయకర్త (మహిళ) |

కొన్ని సూచనలు :

1) స్వామి వారి శత జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా, ఆనందంగా ముఖ్యముగా సమిష్టి మరియు ఐకమత్యముతో నిర్వహించుకోవాలన్న మనందరి తపన, ఆకాంక్ష, సంస్థ మూలస్తంభములైన మూడు విభాగములు మరియు యువ విభాగముల సమర్థ నాయకత్వముపై ఆధారపడి ఉన్నది.

2) స్వామివారిపై అచంచలమైన భక్తి విశ్వాసములు, సంస్థయెడల క్రమశిక్షణా పూర్వక అంకితభావం, సంస్థ విశాలవ్యాప్తికి మరియు సంస్థను బలోపేతపరిచే దిశలో కృషిచేయుటకు తగిన శ్రద్ధాసక్తులు ఉన్న వారిని మాత్రమే సమన్వయ కర్తలుగా సూచించాలని, సరియైన వ్యక్తిని సరియైన చోట (right person at right place) ఉపయోగించుకోవడం సంస్థ పురోగతికి ఎల్లవేళలా ముఖ్యమని మరొక్కసారి మీకు జ్ఞప్తి చేస్తున్నాను.

3) పై టేబుల్ లో సూచించిన ప్రకారం ప్రతి జిల్లా నుండి ఎనిమిది మంది సమన్వయ కర్తల పేర్లు, మొబైల్ నంబర్లు జిల్లా / కార్య నిర్వాహక అధ్యక్షులు సూచించవలసి ఉంటుంది. అనగా (a) ఇప్పటివరకు నామినేట్ చేయని విభాగముల సమన్వయ కర్తల పేర్లు, మొబైల్ నంబర్లు, (b) ఇప్పటికే సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తున్న వారి పేర్లు, మొబైల్ నంబర్లు (c) ఒకవేళ ఇప్పటికే సమన్వయ కర్తలుగా ఉన్న వారి స్థానంలో మార్పులు, చేర్పులు అవసరం అనుకుంటే పారదర్శకంగా, అంతః పూర్వకంగా, జిల్లా అధ్యక్షుల విచక్షణతో సంస్థకు ఉపయుక్తమైన రీతిలో చేయ మనవి.

4) ఇదే విధంగా, ప్రతి సమితి నుండి 9 మంది పేర్లు, మొబైల్ నంబర్లను (కన్వీనర్ మరియు ఎనిమిది సమన్వయ కర్తలు) జిల్లా / కార్యనిర్వాహక అధ్యక్షులు పంపవలసి ఉంటుంది.

ఈ నెల 30 వ తేదీ లోపు అందరు సమన్వయ కర్తల పేర్లను తప్పకుండా నిర్ణయించి, రాష్ట్ర అధ్యక్షుల అనుమతికి మీరు సూచించే సమన్వయ కర్తల పేర్లు, మొబైల్ నంబర్లు పంపగలరు.

ప్రేమతో,

సదా సాయి సేవలో,

P. Venkat Rao

పి.వెంకట్రావ్